జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 3-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8



నల్గొండ, జులై 2 :

ఓ వైపు ప్రకృతి, మరో వైపు దళారుల ధరలు రైతులను నట్టేట ముంచుతున్న సమయంలో తాను ఆదుకుంటానంటూ ఆయిల్‌పామ్ పంట తెరపైకి వచ్చింది. జిల్లాలో దశల వారీగా సాగుచేస్తున్న రైతులకు కాసుల వర్షం కురిపిస్తోంది. మొదట్లో 2వేల ఎకరాల సాగు నుంచి ప్రస్తుతం 6వేల500 ఎకరాలకు పెరిగింది. గతంలో మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ రూ.18వేల ధర ఉండగా, ప్రస్తుతం రూ.23వేల 852 పెరి గింది. దీంతో ఆయిల్‌పామ్ రైతులు సంబురపడుతున్నారు. ఎలాంటి చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాల ప్రభావం లేకపోవడంతో దిగుబడులు ఇబ్బడి ముబ్బడిగా వస్తున్నాయి. ఇప్పటి వరకు రూ.3కోట్ల విలువైన పంటను రైతులు విక్రయించినట్లు అధికారులు తెలుపుతున్నారు. దీనికి సంబంధించిన డబ్బులు సైతం రైతుల ఖాతాల్లో పడ్డాయి.జిల్లాలో ప్రతీ వానా కాలం, యాసంగిలో రైతులు ఒకే రకమైన పంటలను సాగు చేయడం వల్ల భూమి సారం కోల్పోవడమే కాకుడా ఎక్కువగా పంట పండటం వల్ల సరైన ధర రాక రైతు లు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇక నుంచి పంట మార్పిడిని తప్పనిసరిగా పాటించాలంటూ ప్రభుత్వం సూచనిలిస్తోంది. సంప్రదాయ పంటలకు భిన్నంగా మంచి ధర ఉండటం, కంపెనీ బాయ్ బ్యాక్, సాగులో ఎలాంటి ఇబ్బందులు లేకపోవడంతో ఆయిల్‌పామ్ వైపే రైతులు మొగ్గుచూపు తున్నారు.

# అయిల్ ఫామ్‌తో కాసుల వర్షం



## కన్మంత రెడ్డి కృపాకర్ రెడ్డి
# మరణం తీరని లోటు

పెన్ పహాడ్, జులై 2 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్మంతరెడ్డి కృపాకర్ రెడ్డి (70) మరణించారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ అయిన కృపాకర్ రెడ్డి వ్యవసాయ భూమి వద్దకు సైకిల్‌పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.అదే మార్గంలో వెనుక నుండి వస్తున్న ట్రాక్టర్ సైకిల్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కృపాకర్ రెడ్డి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద విషయం తెలియడంతోగ్రామంలోవిషాదఛాయలుఅలముకున్నాయి.

మిగతా 2లో...



## కేసీఆర్ మెప్పు కోసమే
# ప్రభుత్వం పై నిందలు

### - ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



హాలియా,జూలై2(ప్రజా జ్యోతి)

కేసీఆర్ మెప్పు పొందేందుకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం పై నిరాధారమైన నిందలు వేయడం మానుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేల తో కలిసి మాట్లాడారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి అధికారం లోకి రావాలని చూస్తున్నారని,గత ఎన్నికల్లో పక్షాన ఉన్న దళితుల ఓట్లను అడ్డుపెట్టుకొని చీల్చాలని..

మిగతా 2లో...

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా
## - మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి



**హాలియా,జూలై2(ప్రజా జ్యోతి):** పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని హాలియా మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి వాణిజ్య సముదాయాలు దుకాణాలపై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మున్సిపల్ చెత్త సేకరణ వాహనానికి అందించకుండా రోడ్లపై బహిరంగ ప్రదేశాల్లో పరమేశ్వర వ్యాపార సంస్థల నిర్వాహకులను గుర్తించి నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతను కాపాడడం ప్రతి పౌరుడు వ్యాపారస్తులు తడి పొడి వ్యర్థాలను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు.మున్సిపల్ వాహనాలకు అందించకుండా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ఖలీల్ పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్ యాదవ్ నియామకం



**హాలియా,జూలై1(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడుగా రావుల శ్రీనివాస్ యాదవ్ ను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.నూతన పార్టీ అధ్యక్షుడుగా నియామకమైన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఎంపీ రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రతి కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతానని ధీమా వ్యక్తం చేశారు. రావుల శ్రీనివాస్ యాదవ్ నియామకం పట్ల అనుముల మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# యడవెల్లి మత్స్యశాఖ చైర్మన్‌గా మన్యం ముత్తయ్య ఎన్నిక

**నూతనకల్... జూలై 02 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని యడవెల్లి మత్స్యశాఖ చైర్మన్ గా మన్యం ముత్తయ్య వైస్ చైర్మన్ గా పిట్టల భరత్ ప్రధాన కార్యదర్శిగా తలారి వీరేలు ఎన్నికైనట్లు మత్స్యశాఖ అసిస్టెంట్ రిజిస్టర్ కె పద్మజ గురువారం తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన చైర్మన్ వైస్ చైర్మన్ ప్రధాన కార్యదర్శి తో పాటు నూతనంగా ఎన్నుకోబడిన డైరెక్టర్లను కూడా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాపై విశ్వాసం ఉంచి గెలిపించారని ప్రజల ఆశయాలకు అనుగుణంగా సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సిబ్బంది డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ విధులకు ఆటంకం- సర్పంచ్‌తో పాటు పలువురిపై కేసు

**చింతలపాలెం, జూలై 2 (ప్రజాజ్యోతి):** చింతలపాలెం పోలీస్ స్టేషన్‌లో విధులకు ఆటంకం కలిగించిన ఘటనలో పీక్లా నాయక్ తండా సర్పంచ్ లకావత్ సైదులతో పాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. చింతలపాలెం ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. చింతలపాలెం గ్రామంలో గురువారం రాత్రి సుమారు 8:30 గంటలకు కారు, బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పోలీసులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనకు సంబంధించిన విషయమై తమ గ్రామానికి సంబంధించిన వ్యక్తి కనబడడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తూ పీక్లా నాయక్ తండా సర్పంచ్ లకావత్ సైదులు రాత్రి సుమారు 1:30 గంటలకు చింతలపాలెం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్, బ్లూ కోల్ట్ సిబ్బంది, పోలీసు వాహన డ్రైవర్‌తో అసభ్య పదజాలంతో దుర్భాషలాడడమే కాకుండా డ్రైవర్‌పై చేయి చేసుకున్నాడని. ఈ ఘటన పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డైనట్లు వెల్లడించారు. ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం, పోలీసు సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడం తదితర ఆరోపణలపై సర్పంచ్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ పరమేష్ తెలిపారు.

# కన్మంత రెడ్డి కృపాకర్ రెడ్డి మరణం తీరని లోటు






**పెన్ పహాడ్, జూలై 2 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్మంతరెడ్డి కృపాకర్ రెడ్డి (70) మరణించారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ అయిన కృపాకర్ రెడ్డి వ్యవసాయ భూమి వద్దకు సైకిల్‌పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.అదే మార్గంలో వెనుక నుండి వస్తున్న ట్రాక్టర్ సైకిల్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కృపాకర్ రెడ్డి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద విషయం తెలియడంతోగ్రామంలోవిషాదఛాయలుఅలముకున్నాయి.మూడు దశాబ్దాల పాటు గ్రామస్తులకు సేవలందించిన మంచి మనసు కలిగిన వ్యక్తి కావడంతో గ్రామస్తులు పెద్దసంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ గ్రామంలో డ్రైవింగ్ అనుభవం లేనివారు, కనీసం పద్దెనిమిది సంవత్సరాలు నిండని వారు, ట్రాక్టర్లకు టేప్ రికార్డులు పెద్ద సౌండ్ తో డ్రైవింగ్ చేయడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇలాంటి ప్రమాదాలు మరలా జరగకుండా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. మృతునికి ఒక కుమార్తె ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతుని భార్య కన్మంతరెడ్డి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్సై కస్తాల గోపికృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# హనుమాన్ ఆలయ నిర్మాణానికి భారీ విరాళాలు

**పెన్ పహాడ్, జూలై 2(ప్రజా జ్యోతి):** మండలంలోని ధర్మపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న “కార్యసిద్ధి హనుమాన్ దేవస్థానం” నిర్మాణానికి పలువురు దాతలు భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో దాతలు గుండు గోపయ్య (తండ్రి కోటయ్య), సుంకరి వెంకన్న (తండ్రి సోమయ్య), రామసాని రాజశేఖర్ రెడ్డి (తండ్రి వెంకట్ రెడ్డి), మరియు దొంతగాని రామచంద్రు ఆలయ కమిటీ సభ్యులకు ఒక్కొక్కరు రూ. 50,000 చొప్పున విరాళాన్ని అందజేశారు.గ్రామ సర్పంచ్ దొంగరి దివ్య లింగస్వామి సమక్షంలో ఈ విరాళం మొత్తాన్ని దేవాలయ కమిటీ ప్రతినిధులకు అధికారికంగా అప్పగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత మరియు సామరస్యం పెరుగుతాయని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణ నిధికి రూ. 50,000 చొప్పున విరాళం అందించి ముందుకు వచ్చిన దాతలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.దేవాలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావడానికి గ్రామ ప్రజలందరూ తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని, శ్రమదానాన్ని అందించి భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కేసీఆర్ మెప్పు కోసమే ప్రభుత్వం పై నిందలు
## - ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



**హాలియా,జూలై2(ప్రజా జ్యోతి)** కేసీఆర్ మెప్పు పొందేందుకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం పై నిరాధారమైన నిందలు వేయడం మానుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేల తో కలిసి మాట్లాడారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి అధికారం లోకి రావాలని చూస్తున్నారని,గత ఎన్నికల్లో పక్షాన ఉన్న దళితుల ఓట్లను అడ్డుపెట్టుకొని చీల్చాలని చూశారని ఆరోపించారు.ప్రజా రంజక పాలన అందిస్తున్న ప్రభుత్వం పై విమర్శలు చేయడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు. దళితులు,వెనుక బడిన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు ప్రజలు నమ్మరని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీరు మార్చుకోవాలని లేదంటే ప్రజలు తగిన బుద్ధిచెబుతారని వారు హెచ్చరించారు.